रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ६ मार्च, १९९५ / १५ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 1 | New Delhi | Monday | 6th March, 1995 / 15th Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 6 మార్చి, 1995 / 15 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :–

(1) The Trade Union Act, 1926 (Act 16 of 1926); (2) The workmen's compensation Act, 1923 (Act 8 of 1923); (3) The weekly Holidays Act, 1942 (Act 18 of 1942); (4) The Indecent Representation of women (Prohibition) Act, 1986 (Act 60 of 1986); (5) The Medical Termination of Pregnency Act, 1971 (Act 34 of 1971); (6) The Dowry Prohibition Act, 1961 (Act 28 of 1961) and (7) The Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 (Act 25 of 1986) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు: అనగా:--

(1) ది ట్రేడ్ యూనియన్ యాక్టు, 1926 (1926లోని 16వ చట్టము); (2) ది వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్టు, 1923 (1923లోని 8వ చట్టము); (3) ది వీక్లీ హాలిడేస్ యాక్టు, 1942 (1942లోని 18వ చట్టము); (4) ది ఇండీసెంట్ రిప్రెజెంటేషన్ ఆఫ్ ఉమెన్ (ప్రొహిబిషన్) యాక్టు, 1986 (1986లోని 60వ చట్టము); (5) ది మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 (1971లోని 34వ చట్టము); (6) ది డౌరీ ప్రొహిబిషన్ యాక్టు, 1961 (1961లోని 28వ చట్టము) మరియు (7) ది ముస్లిం ఉమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) యాక్టు, 1986 (1986లోని 25వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వారాంతపు సెలవు దినముల చట్టము, 1942

(1942 లోని 18వ చట్టము)

(3 ఏప్రిల్, 1942)

దుకాణాలు, *ఉపాహారశాలలు మరియు థియేటర్లలో నియమితులైన వ్యక్తులకు వారాంతపు సెలవు దినములను మంజూరు చేయుటకై నిబంధనలు చేయుటకైన చట్టము.

దుకాణాలు, ఉపాహారశాలలు మరియు థియేటర్లలో నియమితులైన వ్యక్తులకు వారాంతపు సెలవు దినములను మంజూరు చేయుట ఉపయుక్తమైనందున;

ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును వారాంతపు సెలవు దినముల చట్టము, 1942 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది రాజ్యములో లేక రాజ్యములోని ఏదేని నిర్దిష్ట ప్రాంతములో మాత్రమే అమలులోనికి వచ్చునని రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఆదేశించినచో, అట్లు అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "స్థాపన" అనగా దుకాణము, ఉపాహారశాల లేక థియేటరు అని అర్థము;

(బి) "దినము" అనగా అర్ధరాత్రితో ప్రారంభమగు ఇరువది నాలుగు గంటల కాలావధి అని అర్థము;

(సి) "ఉపాహారశాల" అనగా ఏ ఆవరణలో ప్రజలకు లేక ఏదేని వర్గపు ప్రజలకు తినుటకై భోజనము లేక ఫలహారము సరఫరా చేయు వర్తకము ప్రధానముగా గాని పూర్తిగాగాని కొనసాగింపబడుచున్నదో అట్టి ఏదేని ఆవరణ అని అర్థము. కాని ఈ పదపరిధియందు థియేటరుకు అనుకొనియున్న ఉపాహారశాల చేరియుండదు.

(డి) "దుకాణము" అను పదపరిధియందు థియేటర్లవద్ద జరుగు కార్యక్రమాల క్యాటలాగుల అమ్మకాలు మరియు అటువంటి ఇతర అమ్మకాలు మినహాయించి, మంగలి లేక కేశాలంకరణ వృత్తిని సాగించుట మరియు వేలము ద్వారా చిల్లర అమ్మకాలతో సహా ఏదేని చిల్లర వ్యాపారము లేక వర్తకము కొనసాగింపబడుచున్న ఏవేని ఆవరణలు చేరియుండును;

(ఇ) "థియేటరు" అను పదపరిధియందు చలనచిత్ర ప్రదర్శన, నాటకాల నిర్వహణ లేక రంగస్థల వినోదములు ప్రధానంగాగాని పూర్తిగాగాని ఉద్దేశింపబడిన ఏవేని ఆవరణలు చేరియుండును;

---

*రెస్టారెంట్లు

(ఎఫ్) "వారము" అనగా శనివారము అర్ధరాత్రితో ప్రారంభమగు ఏడు రోజుల కాలావధి అని అర్థము.

దుకాణాలను మూసియుంచుట.

3. (1) ప్రతి దుకాణము, వారానికి ఒక దినము పూర్తిగా మూసియుంచబడ వలెను, ఆ దినము దుకాణాదారు నోటీసు రూపంలో దుకాణంలో స్పష్టముగ కనిపించు ఒక స్థలములో శాశ్వతంగా ప్రదర్శించవలెను.

(2) అట్లు నిర్దిష్టపరచిన దినమును దుకాణాదారు మూడు మాసములకు ఒకసారికన్న ఎక్కువ మార్చరాదు.

దుకాణాలు ఉపాహారశాలలు మరియు థియేటర్లలో వారాంతపు సెలవు దినము.

4. ఏదేని దుకాణంలో గాని, ఉపాహారశాలలో గాని లేక థియేటర్లో గాని ఆంతరంగిక హోదాలో లేక మేనేజిమెంటు హోదాలో ఉన్న వ్యక్తులు కాక అన్యథా నియమితుడైన ప్రతి వ్యక్తి ఒక వారంలో ఒక పూర్తి దినము సెలవు పొందుటకు అనుమతించబడవలెను:

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఒక వారంలో ప్రాధికృతమైన సెలవులో గడపిన ఏవేని దినములను కలుపుకొని ఉద్యోగము మొత్తము కాలావధి ఆరు దినముల కన్న తక్కువయున్న లేక 3వ పరిచ్ఛేదమును పురస్కరించుకొని దుకాణం మూసియుంచబడిన దినమున పూర్తి సెలవు దినమునకు అనుమతింపబడిన దుకాణంలో నియమితుడై, అదనపు సెలవుకు హక్కు కలిగియున్న ఎవరేని వ్యక్తికి వర్తించదు.

అదనపు సగము దినము మూసి యుంచు సెలవు దినము.

5. (1) రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, దుకాణాల లేక ఏదేని కోవకు చెందిన నిర్దిష్ట దుకాణాల విషయమున ప్రతి వారంలో 3వ పరిచ్ఛేదము ద్వారా నిబంధించబడిన దినమునకు అదనంగా వారంలో ఒక దినము మధ్యాహ్నము, రాజ్య ప్రభుత్వముచే నియతము చేయబడునట్టి వేళలో మూసియుంచ వలెనని కోరవచ్చును. మరియు థియేటరు, ఉపాహారశాలల విషయమున లేక ఏదేని నిర్దిష్ట కోవకు చెందిన థియేటర్ల విషయమున గాని ఉపాహారశాలల విషయమున గాని లేక రెండింటి విషయమున ఆంతరంగిక హోదాలో లేక మేనేజిమెంటు హోదాలో నియమితులైన వ్యక్తులు కాక అన్యథా నియమితుడైన ప్రతి వ్యక్తికి ప్రతియొక వారంలో, మధ్యాహ్నము రాజ్య ప్రభుత్వము నియతము చేసినట్టి వేళ నుండి ఒక సగము దినము అదనపు సెలవు దినముగ అనుమతించవలెను.

(2) ఈ పరిచ్ఛేదము నిమిత్తము రాజ్య ప్రభుత్వము, వివిధ దుకాణాలకు లేక వివిధ కోవలకు చెందిన దుకాణాలకు లేక వివిధ ప్రాంతాలకు లేక సంవత్సరపు వివిధ కాలాలకు, వేరు వేరు వేళలను నియతము చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద కోరబడిన ప్రకారంగా దుకాణమును మూసియుంచి వారాంతపు దినమును దుకాణాదారు నోటీసు రూపంలో నిర్దిష్టపరచి దుకాణంలో స్పష్టముగ కనిపించు ఒక స్థలములో శాశ్వతంగా ప్రదర్శించవలెను. మరియు ఆ దినము దుకాణాదారు మూడు మాసములకు ఒకసారికన్న ఎక్కువసార్లు మార్చరాదు.

వేతనముల నుండి దేనినీ పట్టుకొనరాదు లేక తగ్గింపు ఏదియు చేయ రాదు.

6. ఈ చట్టము వర్తించు స్థాపనలో నియమితుడైన ఎవరేని వ్యక్తి యొక్క వేతనము నుండి పరిచ్ఛేదములు 3,4 మరియు 5ల ననుసరించి స్థాపన మూసి యుంచబడినట్టి లేక సెలవు అనుమతించబడినట్టి దినమునకు లేక ఆ దినములోని భాగమునకు దేనిని పెట్టుకొనరాదు లేదా తగ్గించరాదు మరియు అట్టి దినము లేక

దినములోని భాగమునకు అట్టి వ్యక్తి సాధారణంగా వేతనము పొందడను ప్రాతిపదికపై నియమితుడైనచో అతనికి ఆ దినమున లేక దినపు భాగమున స్థాపన మూసియుంచబడియుండనిచో లేక సెలవు అనుమతించబడియుండనిచో అట్టి దినము లేక ఆ దినపు భాగమునకు అతడు తీసుకొనియుండెడి వేతనము అతనికి చెల్లింపబడ వలెను.

7. (1) రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్ట ప్రయోజనముల కొరకై తాము కేటాయించునట్టి స్థానిక హద్దులలో ఇన్‌స్పెక్టర్లుగ నుండుటకు వ్యక్తులను నియమించవచ్చును. ఇన్‌స్పెక్టర్లు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ప్రతియొక ఇన్‌స్పెక్టరును భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు భావపరిధిలో పబ్లికు సేవకుడుగా భావించవలెను. 1860 లోని 45.

8. (1) రాజ్య ప్రభుత్వము ఈ విషయంలో చేసిన ఏవేని నియమాలకు లోబడి ఇన్‌స్పెక్టరు తాను నియమించబడిన స్థానిక హద్దులలో,-- ఇన్‌స్పెక్టర్ల అధికారములు.

(ఎ) ఈ చట్టము వర్తించునట్టి ఏదేని స్థాపనలో, ప్రభుత్వ ఉద్యోగులైయుండి తాను సబబని తలచునట్టి సహాయకులు ఎవరేని ఉన్నచో వారితో ప్రవేశించవచ్చును మరియు అందు ఉండిపోవచ్చును.

(బి) ఈ చట్ట ప్రయోజనములను కొనసాగించుటకై అవసరమని తాను భావించునట్టి ఏదేని అట్టి స్థాపనను మరియు 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (సి) క్రింద చేయబడిన నియమాలను అనుసరించి నిర్వహించబడిన దాని యొక్క ఏదేని రికార్డును, రిజిస్టరును లేక నోటీసును పరీక్షించవచ్చును. ఎవ రేని వ్యక్తి నుండి ఆ స్థలములో గాని అన్యథా గాని అట్టి సాక్ష్యమును తీసికొన వచ్చును.

(సి) ఈ చట్ట ప్రయోజనములను కొనసాగించుటకై అవసరమగునట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

(2) 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (సి) క్రింద చేయబడిన నియమముల ననుసరించి నిర్వహించబడిన ఏదేని రికార్డు, రిజిస్టరు లేక నోటీసు యొక్క అభిరక్ష కలిగియున్న ఎవరేని వ్యక్తి, దానిని దాఖలు చేయవలెనని ఇన్‌స్పెక్టరు కోరినప్పుడు అట్లు దాఖలు చేయుటకు బద్ధుడైయుండును. కాని ఏ వ్యక్తియు ఏదేని ప్రశ్నకు జవాబు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తనను అపరాధములో చిక్కుకొనునట్లు చేయునదైనయెడల ఆ జవాబు నొసగమని బలవంత పెట్టబడరాదు.

9. 3వ మరియు 4వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలను, 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1), 6వ పరిచ్ఛేదము క్రింద అధిసూచన ద్వారా కోరబడినట్టి దానిని లేక 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (సి) క్రింద చేయబడిన నియమములను ఉల్లంఘించిన సందర్భములో ప్రొప్రయిటరు లేక అట్టి ఉల్లంఘన జరిగిన స్థాపన యొక్క నిర్వహణకు జవాబుదారైన ఇతర వ్యక్తి, మొదటి అపరాధము అయిన సందర్భములో ఇరవై అయిదు రూపాయలు, మరియు రెండవ లేక ఆ తదుపరి అపరాధము అయిన సందర్భములో రెండు వందల ఏబది రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడవలెను. శాస్తులు.

నియమములు. 10. (1) రాజ్య ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా పూర్వ ప్రచురణ షరతుకు లోబడి ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై, నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ అట్టి నియమములు,—

(ఎ) 4వ మరియు 5వ పరిచ్ఛేదముల నిమిత్తం అంతరంగిక హోదాలో లేక నిర్వాహక హోదాలో ఏ వ్యక్తులు నియమితులైనట్లు భావించబడవలెనో నిర్వచించవచ్చును;

(బి) ఇన్‌స్పెక్టర్ల ద్వారా వారు వినియోగించు అధికారములను, నిర్వహించు కృత్యములను క్రమబద్ధము చేయవచ్చును;

(సి) ఈ చట్టము వర్తించునట్టి స్థాపనలో రిజిస్టర్లను మరియు రికార్డులను నిర్వహించవలెననియు, నోటీసులను ప్రదర్శించవలెననియు కోరవచ్చును మరియు దాని ప్రరూపమును, వాటి లోని విషయములను విహితపరచవచ్చును.

(3) రాజ్య ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగ రాజ్య శాసనసభ సమక్షమున ఉంచవలెను.

మినహాయింపు మరియు నిలిపి ఉంచు అధికారము. 11. కేంద్ర ప్రభుత్వము, దాని నియంత్రణ క్రింద గల స్థాపనల విషయమున మరియు రాజ్య ప్రభుత్వము, రాజ్యములోనున్న ఇతర స్థాపనలన్నిటి విషయమున విధించుట సబబని తాము తలచునట్టి షరతులు ఏవేని ఉన్నయెడల అట్టి షరతులకు లోబడి, ఈ చట్టము వర్తించునట్టి ఏదేని స్థాపనను ఈ చట్టపు నిబంధనలన్నింటి నుండి గాని ఏవేని నిర్దిష్ట నిబంధనల నుండి గాని మినహాయించవచ్చును. మరియు ఏదేని సంత లేక ఉత్సవమునకు సంబంధించి ఏదేని ప్రత్యేక సందర్భములో లేక వరుసగా వచ్చు సార్వజనిక సెలవు దినములలో ఈ చట్టపు అమలును నిర్దిష్ట కాలావధిపాటు నిలిపి ఉంచవచ్చును.